# తిరిగి రాలేని వసంతం

## దర్భా ప్రభాకర శర్మ

"పంకజం లేచిపోయింది ఆ మాట ప్రతివాళ్ళ నోట్లోనూ నానిపోతోంది ఆ విషయం తెలియని వాళ్ళకి తెలిసిన వాళ్ళు ఎలిచి మరీ చెబుతున్నారు ఆ చెప్పటంలో ఆతృత బంగారు ఆశ్చర్యం ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయ్ కొంత మందిలో అయితే అంతర్ముఖంగా కాస్తంత ఆనందం! అలా ఆనందం పొందుతున్నట్టు వాళ్ళకే స్పష్టంగా తెలుస్తున్నట్టులేదు కొంతమంది థ్రిల్ ఫీలవుతున్నారు ఎంత సంచలనం కలిగించే విషయం యిది అని! కొంతమంది ఆడవాళ్ళు పంకజం లేచిపోయింది అనేవార్త దట్టమైన పొగలా వ్యాపించి అందర్నీ ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే తామేకదా యింత పాతివ్రత్యం పవిత్రత కలవాళ్ళం అని వాళ్ళ గొప్పతనం గురించి వాళ్ళే మనసుల్లో అనుకుంటూ గర్వపడుతున్నారు గర్వపడి వూరుకోవటంలేదు పంకజాన్ని నానా రకాలుగా తిట్టిపోస్తున్నారు తలఎత్తుకుని గర్వంగా నిలబడగలుగుతున్నారు వాళ్ళిప్పుడు వాళ్ళు లేచిపోలేదు కనుక వాళ్ళు చేసే మిగతా తప్పులన్నీ అంత లెక్కలోకి రావన్నమాట!

తాము కనుక యింత గొప్పగా తమ భార్యల్ని కంట్రోల్ చెయ్యగలుగుతున్నాం అని సంతోషపడే మగవాళ్ళు కొందరయితే పంకజం చేసిన పనికి హడలిపోయేవాళ్ళు కొంతమంది పంకజం చేసిన ఈ పని మిగతా ఆడవాళ్ళలో విచ్చలవిడితనానికి తెగింపుకి బాట వేస్తుందేమోనని వాళ్ళ భయం!

ఆ కాలనీలో ఆడవాళ్ళు హడావుడిగా పంకజం యింట్లోకి వస్తున్నారు పోతున్నారు పంకజం భర్తని ఓదార్చటానికి అంత హడావుడి వున్నా ఆ యింట్లో శవాన్ని తీసుకుపోయిన తర్వాత ఏర్పడేలాంటి నిశ్శబ్దం స్తబ్దత ఆవరించి వున్నాయ్

అందరూ గోపాలరావ్ దగ్గరికి వచ్చి అనేమాట ఒక్కటే—

యింత ఘోరం జరిగిపోతుందనుకోలేదు

గోపాలరావ్‌కి యింకాస్త దగ్గరి వాళ్ళయితే యింతదాకా వచ్చేదాకా నువ్వెందుకు వూరుకున్నావ్? నీ పెళ్ళాం జరుపుతున్న భాగోతం నువ్వు గ్రహించ లేకపోయావా? పెళ్ళాం అంటే ఎంత ప్రేమాభిమానాలు వున్నా యింత గుడ్డిగా నమ్మితే యిదిగో యిలాటి నీచప్పనులకే దారితీస్తుంది నమ్మకం ఆడదానికి ఒక హద్దంటూ ఏర్పఱచాలి అంటున్నారు వాళ్ళకు తెలుసు గోపాలరావ్ పంకజం అందం చూసి పైసా కట్నంలేకుండా కావాలని కోరికోరి వరించాడని వివాహం అయింతర్వాత పంకజం మీద ప్రేమ మత్తులోపడి ఆమెకు దాసుడయిపోయాడని కూడా వాళ్ళకి బాగా తెలుసు

అన్నిటికి గోపాలరావ్ సమాధానం మౌనం!

అతనికి చుట్టు పక్కల వాళ్ళు ఏమంటున్నారో వినిపించటంలేదు అతని మెదడు మొద్దు బారిపోయి వుంది పొద్దున్న గౌరమ్మ అతని చేతికి కాగితం యిచ్చినప్పట్నుంచి అతను ఈ ప్రపంచంలో లేడు అతనిప్పుడు కోపం బాధ రాగం ద్వేషం సంతోషం దుఃఖం వీటన్నిటికి అతీతంగా బండరాయిలా వున్నాడు

కొంతమంది అతని మౌనం చూసి మాట పడిపోలేదు కదా మతి చలించలేదు కదా అని భయపడుతున్నారు

అతనికి కావాల్సిన వాళ్ళకి ఈ వార్త అంద జేయాలని కొంతమంది అతన్ని అడ్రస్ అడిగి అతన్నుంచి ఎటువంటి సమాధానం రాబట్ట లేకపోయారు

పొద్దున్నుంచి యిలాగే వున్నారమ్మా! గౌరమ్మ కళ్ళ నీళ్ళు తుడుచుకుంది అసలు పంకజం లేచి పోయిందన్న వార్త బయటికి వచ్చింది గౌరమ్మ ద్వారానే అంతకు ముందు రాత్రి గోపాలరావ్ యింటికి లేట్‌గా వచ్చాడు యింటికి తాళం వేసి వుండటంతో పంకజం పక్క కాలనీలో వున్న బంధువుల యింటికి వెళ్ళి కబుర్లలో పడి లేటయితే ఈ రాత్రికి వుండిపోయి వుంటుంది అలవాటేగా యిది అనుకుంటూ తన దగ్గఱ వున్న రెండో కీతో తాళం తీసుకుని లోపలికి వెళ్ళాడు అతనికి విపరీతమైన అలసటగా వుండటంతో వెళ్ళిన వెంటనే గబగబా డ్రెస్ మార్చుకుని మజ్జిగ తాగి నిద్రపోయాడు తెల్లవారి గౌరమ్మ తుపాను లేపింది పొద్దుటే గౌరమ్మ వస్తే తలుపు తీసి సామానులు తోమటానికి వేసి మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు గౌరమ్మ నిజాయితీ మీద అతనికి నమ్మకం వుంది

టీపాయ్‌మీద పుస్తకాలు దులుపుదాం అనుకున్న గౌరమ్మకి టీపాయ్ మీద చిన్న కాగితం మడత పేపర్ వెయిట్ కింద గాలికి రెప రెపలాడుతూ కన్పించింది అది గాలికి కొద్దిగా తెరుచుకోవటంతో నేను చక్రవర్తితో అన్న మాటలు కన్పించటంతో గౌరమ్మ ఆత్రంగా విప్పి చదివింది నేను చక్రవర్తితో వెళ్ళి పోతున్నాను నా కోసం ప్రయత్నించకండి— పంకజం గౌరమ్మకి విషయం ఏమిటో మొదట అర్థం కాలేదు అర్థమయిన కొద్దీ కాళ్ళూ చేతులూ వణకటం ప్రారంభించాయ్ అయ్యగార్ని ఎలవాలా వద్దా అని క్షణంసేపు సంశయించినా వుండబట్టలేక అయ్యగోరూ! అయ్యగోరూ! అంటూ హడావుడిగా కేకలు వేసింది

గోపాలరావ్ పక్కమీద లేచి కూర్చున్నాడు గౌరమ్మ యిచ్చిన కాగితం చూసి నిర్ఘాంతపోయాడు అతని మొహం తెల్లగా పాలిపోయింది

టీపాయ్ మీద వుందయ్యగోరూ! తప్పయి పోయినాది సదివేసినాను బాబూ బయమేసి మిమ్మల్ని ఎలిచాను అచేతనంగా జీవం లేనట్టుగా నిలబడ్డ గోపాలరావ్‌ని చూసి ఓలమ్మో! అంటూ గౌరమ్మ బయటికి పరుగెత్తింది అంతే ఆ వార్త దావానలంలా వ్యాపించి పోయింది

గోపాలరావ్‌ని అలా నిశ్చలస్థితిలో చూస్తుంటే వాళ్ళకి భయంగానూ ఆశ్చర్యంగానూ వుంది అరిచి చిందులు తొక్కడే? పంకజాన్ని లేచిపోయిన తన భార్యని నానా బూతులూ తిట్టడే? పోనీ కంగారుపడి బాధపడే వాడయితే కనీసం ఏడ్వనయినా ఏడవడే?

గోపాలరావ్ ఎంతకీ సమాధానం చెప్పకపోవటంతో అతనింట్లో ఆ పుస్తకాలు ఈ పుస్తకాలూ వెతికి ఎలాగో అడ్రస్‌లు పట్టుకుని అతని అన్నదమ్ములకి తల్లికి ఈ వార్తని అందజేయటానికి వెళ్ళారు కొంతమంది

ఆ రోజు రాత్రికి గోపాలరావ్ యింట్లో కాస్త జన ప్రవాహం తగ్గింది అతని స్థితి చూసి భయపడ్డ మిత్రులు రాత్రివేళ ఒంటరిగా వుంటే ఏ అఘాయిత్యం చేస్తాడో ఓ కంట కనిపెట్టి వుండాలనే నిర్ణయానికి వచ్చారు గోపాలరావ్ ఏం సమాధానం చెప్పకపోయినా రాత్రి అతని యింట్లో అతనికి తోడుగా వాళ్ళ వాళ్ళు వచ్చేవరకూ ఎవరో ఒకరు పడుకునేందుకు నిర్ణయం అయింది

రాత్రంతా కూడా అతను అదే పరిస్థితిలో వున్నాడు

రెండో రోజు సాయంత్రానికి అతని అన్నదమ్ములు తల్లి దిగారు చుట్టుపక్కల వాళ్ళే జరిగిన విషయం పూసగుచ్చినట్టు వాళ్ళకి వివరించ వలసి వచ్చింది

ఈ చక్రవర్తి ఎవరు? గోపాలరావ్ అన్నదమ్ములు అడిగిన ప్రశ్నకి ఏమో! ఒకతను అస్తమానూ వచ్చి మీ పంకజంగారితో కబుర్లు చెప్పి పోతూ వుండేవాడు మేమనుకుంటూనే వాళ్ళం సుమండీ! మగాళ్ళు లేనప్పుడు వచ్చి అలా ఆడవాళ్ళతో గంటల తరబడి కబుర్లు చెప్పడ ఏమిటీ! అని మేం అప్పుడే అనుకున్నాం వాళ్ళిద్దరి మధ్యా ఏదో వ్యవహారం నడుస్తూ వుండి వుండాలని తమ మనస్సుల్లో చిరకాలంగా అట్టిపెడుతున్న విషయాన్ని యిప్పుడు నిస్సంకోచంగా నిర్భయంగా బయటపెట్టారు చుట్టుపక్కల ఆడవాళ్ళు

నీకే విషయం తెలుసురా? అన్నదమ్ములు తల్లి గోపాలరావ్‌ని ప్రశ్నించారు అతన్నుంచి సమాధానం లేదు

అంటే నీకు తెలుసన్న మాట! వాళ్ళకి అతని

అసమర్థతకి పంకజానికి చేసిన బానిసత్వానికి మహ చెడ్డ కోపంగా వుంది

ఆ తర్వాత గోపాల్రావ్ నుంచి ఏ ప్రశ్నకి సమాధానం రాబట్టలేక పోయారు వాళ్ళు దాంతో వాళ్ళకి మరీ వెర్రికోపం వచ్చేసింది

దాన్ని రోడ్డుమీద కిడ్డి ముక్కలు విరగ్గొడతాం ఈ యింటి పరువుని గంగపాలు చేసింది అని చిందులు తొక్కటం మొదలు పెట్టారు గోపాల్రావ్ అన్న తమ్ముడు తల్లి అందుకు వత్తాసు పలికింది చక్రవర్తి అనే వ్యక్తి ఎక్కడ వుంటాడో తెలుసా అని చుట్టు పక్కల వాళ్ళని ఆరా తీశారు వాళ్ళు కాస్త చూచాయగా చెప్పారు యింకొన్ని రోజులయితే చక్రవర్తి అడ్రస్ కూడా ఆ ఆడవాళ్ళు తమ మగవాళ్ళ చేత పట్టించేసే వాళ్ళే కాని అంతలోనే యింతటి ఘోరం జరిగిపోయింది

గోపాల్రావ్ భార్య మరో మగాడితో లేచిపోయిందని తెలిసింతర్వాత మొట్ట మొదటి సారిగా మాట్లాడాడు అన్నదమ్ముల్ని వుద్దేశించి మీరు పంకజాన్ని ఏమీ అనొద్దు ప్లీజ్! ఆ విషయం నాకు వదిలెయ్యండి ఈ విషయంలో యిక మరో మాట వద్దు నా మాట వినకుండా ఆమెని హింసిస్తే నామీద ఒట్టు! మాట నెమ్మదిగా నీరసంగా వున్నా అందులో స్థిర నిశ్చయం పట్టుదల వ్యక్తమవుతున్నాయి యిక వాళ్ళు అతన్ని నీ ఖర్మ అని వదిలేసి రెండు రోజులు వుండి వెళ్ళిపోయారు తల్లి వుందామనుకున్నా వూర్లో పొలం పనులు చూసుకోవాలని వెళ్ళిపోయింది మొగుడు పోయినప్పట్నుంచి బాధ్యతంతా ఆవిడే అతి సమర్థవంతంగా నిర్వహిస్తోంది

* * * *

కాలగర్భంలో 2 సంవత్సరాలు గడచిపోయింది ఈ 2 సంవత్సరాల్లో గోపాల్రావ్ ఒంటరి జీవితానికి బాగా అలవాటు పడిపోయాడు

చుట్టు పక్కల వాళ్ళకి అతని స్నేహితులకి స్నేహితుల భార్యలకి అతనంటే ఎంతో సానుభూతి జాలి వుండేవి గోపాల్రావ్ దొడ్డ మనిషి అని పేరు తెచ్చుకున్నాడు అసలే మంచివాడు నెమ్మదస్తుడు అయిన గోపాల్రావ్‌ని పంకజం లేచిపోవటంతో అతనిమీద కలిగిన జాలి భార్య లేచిపోయిన క్షణంలో అతను చూపిన సహనం మౌనం మరింత మంచివాణ్ణి చేశాయి

కొంత మంది దృష్టిలో అతను అసమర్థుడు చావలేనివాడు కూడా అయ్యాడు


పంకజం యిల్లు విడిచి వెళ్ళిపోయిన నెలరోజులకి చక్రవర్తితో స్కూటర్‌మీద ఫలానా చోట చూశాం అన్న వార్తని మోసుకొచ్చారు పక్కింటి వాళ్ళు పంకజం ఇటీలోనే యింకో పేటలో చక్రవర్తితో కలిసి కాపురం పెట్టిందని ఆమె యిల్లు విడిచి వెళ్ళిన వారం రోజులకే తెలిసింది గోపాల్రావ్‌కి అంచేత పక్కింటి వాళ్ళు మోసుకొచ్చిన వార్త అతనికేం ఆశ్చర్యం కల్గించలేదు వాళ్ళ మాటల్ని మౌనంగా విని వూరుకున్నాడు ఆ తర్వాత అటువంటి వార్తల్ని అతను తరచుగా వింటూండేవాడు అందరికీ మౌనమే జవాబు అంతకన్న అతను చెప్పేందు కేం వుంటుంది కనుక!

అన్నిటికన్న ముఖ్యంగా అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య వెళ్ళిపోయి 2 సంవత్సరాలు అయినా మరోపెళ్ళి చేసుకోక పోవటం అందరికి ఆశ్చర్యాన్ని అతని పట్ల మంచి భావాన్ని కలగజేశాయి ప్రజానీకానికి అన్నదమ్ములు తల్లి మరో పెళ్ళి చేసుకోమని పోరుతున్నా ఆ మాటల్ని పెడ చెవిన పెట్టేవాడు

దాదాపు మళ్ళీ రెండు సంవత్సరాలు దాటింతర్వాత ఆ రోజు పొద్దున్నే గోపాల్రావ్ యింటి పరిసరాల్లో మళ్ళీ కల్లోలం బయలు దేరింది కాని యిది రహస్య కల్లోలం! యింకా బయటికి రావటం లేదు

పంకజం అంతకు ముందురోజు రాత్రి రిక్షాలోంచి దిగి గోపాల్రావ్ యింట్లోకి వెళ్తుంటే చూశానని భర్త పక్కనే వున్నాడని భర్తంటే గోపాల్రావ్ అని అతని యింటికి దగ్గర్లో వున్నావిడ గుప్పుమనిపించింది అంతే! ఆ వార్త దావానలంలా వ్యాపించి పోయింది కాని ఎవరికి నమ్మశక్యం కావటం లేదు

పరాయి మగాడితో సంబంధం వుందని అనుమానం వస్తేనే భార్యని క్షణం తన యింట్లో వుండనివ్వడే యీ దేశంలో మగాడు! అటువంటిది ఒకసారి లేచిపోయి పరాయి మగాడితో రెండు సంవత్సరాల పాటు కాపురం చేసి వచ్చిన ఆడదాన్ని తిరిగి భర్త తన గడప తొక్కనీయటమా?! ప్రేమతో ఆదరించటమా! అసంభవం! యిది కలలో కథల్లో కూడా వూహించటానికి వీలు లేనిది అటు సూర్యుడు యిటు వుదయించినా వుదయించ వచ్చును కాని



# తిరిగి రాలేని వసంతం

గోపాల్రావ్ తిరిగి పంకజాన్ని తన యింటికి తీసుకురావటం అనేది జరిగే విషయం కాదు

అదే కనుక జరిగితే అది పంకజం లేచిపోయిందన్న వార్తకన్న ఆశ్చర్యకరమైనది ఘోరమైనది కూడాను!

అందరూ సందిగ్ధావస్థలో కొట్టిమిట్టాడుతున్నారు ఆడవాళ్ళు తమ మగవాళ్ళని ఏదో పని మిషమీద గోపాల్రావ్ యింటికి వెళ్ళి పంకజం వుందో లేదో చూసి రమ్మంటున్నారు పంకజం కనుక కనుపించకపోతే మరి ఆమె వచ్చింది నిజమా అబద్ధమా అని తేల్చుకునేందుకు చిట్కాలు చెబుతున్నారు అవి వీధి గదిలో వుండే చెప్పుల జతల సంఖ్య అందులో ఆడవాళ్ళ చెప్పులు వున్నాయా అనేది ఒకటి లంగాలు చీరలు జాకెట్లు ఆఖరికి బాడీలు కాని ఏవైనా ఆ యింట్లో ఎక్కడైనా పడివున్నాయా అన్న విషయం పరిశీలనగా చూసి రమ్మన్నారు

అయినా దీనికింత బయం చిట్కాలు రహస్యాలు ఎందుకు డైరెక్టుగా గోపాల్రావ్‌నే అడిగేస్తే పోదూ అని కాస్త ధైర్యం తెగింపు నిర్మొహమాట తత్వం ఎదుటి వాళ్ళని తమ మాటలు కించపరిచినా బాధపెట్టినా ఫర్వాలేదు అనుకునే తత్వం వున్న ఆడవాళ్ళు తమ మగవాళ్ళకిస్తున్న సలహాలు యివి

మగవాళ్ళకి విషయం ఏవిటో తెలుసుకోవాలనీ ఖంగారుగానూ ఆత్రంగానూ వుందికానీ గోపాల్రావ్ ఏమైనా అనుకుంటాడేమోనని లోపల్లోపల బయంగా వుంది ఎందుకంటే అతనితో సన్నిహితంగా తిరిగిన వాళ్ళు కనుక అతని మంచితనం సున్నితత్వం తెలిసినవాళ్ళు కనుక ఆడవాళ్ళ సలహాల మేరకు ప్రవర్తించటానికి కాస్త జంకుతున్నారు

ఆడవాళ్ళు వాళ్ళని విసుక్కుంటున్నారు

యింతలోనే ఒక సంఘటన జరిగింది

గోపాల్రావ్‌కి ముఖ్య స్నేహితుడు ప్రాణస్నేహితుడు అయిన చిదంబరం ఏదో పని వుండి కామేశ్వర్రావ్ యింటికి వచ్చాడు ఆఫీసుకి వెళ్ళేముందే ఆ పని తెముల్చుకుని వెళ్ళామని అతని వుద్దేశ్యం! కామేశ్వర్రావ్‌ది గోపాల్రావ్ పక్క యిల్లే చిదంబరం యింకో పేటలో వుంటాడు

తమ యింటివైపే వస్తున్న చిదంబరాన్ని లోపల్నుంచి చూసిన కామేశ్వర్రావ్ గబగబా వీధి గుమ్మం దగ్గఱకి వచ్చి నిలబడ్డాడు అతనికి నాలుక మహా దురదగా వుంది చిదంబరం గుమ్మం దగ్గఱకి రావటంతోనే ఈ వార్త విన్నారా మీరు? గోపాల్రావ్ పంకజాన్ని మళ్ళీ తెచ్చుకుని యింట్లో పెట్టుకున్నాట్ట! అంటూ వూదేశాడు చిదంబరం చెవుల్లో అందుకు ఆశ్చర్యంగా నోరు వెళ్ళబెడతాడనుకున్నాడు కామేశ్వర్రావ్

చిదంబరం అందుకు విరుద్ధంగా చిరునవ్వు నవ్వాడు

కామేశ్వర్రావ్ స్టన్ అయ్యాడు

చిదంబరం లోపలికి వచ్చి కూర్చుంటూ తను వచ్చిన పని చెప్పాడు

కామేశ్వర్రావ్ ముందీ విషయం చెప్పండి! గోపాల్రావ్ లేచిపోయిన భార్యని మళ్ళీ తీసుకొచ్చాట్ట! మీ మొహం చూస్తే మీకు ముందే తెలుసున్నట్టుగా వుంది ఈ విషయం!

అవును! గోపాలం నాకు పది రోజులక్రితమే చెప్పాడు భార్యని తీసుకొస్తానని!

ఆవిడగారి ప్రియుడేమయ్యాడండీ అన్నగారూ? కామేశ్వర్రావ్ భార్య లోపల్నుంచి వచ్చింది ఆవిడ అడిగిన తీరు చిదంబరానికి అసహ్యం కల్గించింది

ఏమవుతాడమ్మా! పెళ్ళయిన ఆడదాన్ని లేవదీసుకుపోయేవాడు మంచివాడవుతాడా!

అటువంటి దగుల్బాజీ వెధవ వలలో పడటం ఈ అమ్మాయి దురదృష్టం అమాయకత్వమూను!

దురదృష్టమా! దొబ్బిడాయా! బరితెగించింది! అయినా ఒకసారి లేచిపోయిన ఆడదాన్ని మళ్ళీ తెచ్చుకోవటం ఏవిటండీ చోద్యం కాకపోతేనూ!

ఏం చేస్తాడమ్మా! వాడికి ఆవిడమీద వున్న ప్రేమానురాగాలు అలాంటివి! ఆ మనిషి తన ఎదురుగా తిరుగుతూ సుఖంగా బ్రతికితే చాలు అనుకుని తృప్తిపడే అమాయకుడు!

యింకో క్షణం అక్కడ నిల్చుంటే ఆవిడ నోట్నుంచి ఏం మాటలు వినవలసి వస్తుందో అన్నట్టుగా ఆవిడకా అవకాశం యివ్వకుండా కామేశ్వర్రావ్‌తో తను వచ్చిన పని తేల్చుకుని గబగబా వెళ్ళిపోయాడు చిదంబరం

కామేశ్వర్రావ్ భార్యవైపు తిరిగి నిజంగా గోపాల్రావ్ దేవుడే! లేకపోతే

అతని మాట పూర్తి కానేలేదు దేవుడా! దెయ్యమా! ఈయనగారి కెన్ని తిరుగుళ్ళున్నాయో! అలాంటివాడు కాకపోతే సిగ్గు అభిమానం పౌరుషం లేకుండా లేచిపోయిన పెళ్ళాన్ని మళ్ళీ తిరిగి తెచ్చుకుంటాడా? మళ్ళీ పెళ్ళి చేసుకోలేదూ అంటే మంచివాడు అనుకున్నాం నానా తిరుగుళ్ళు వుండగా యికపెళ్ళాం ఎందుకు పెళ్ళెందుకు?

కామేశ్వర్రావ్ భార్య ఆలోచనకి విస్తుపోయాడు కానీ అయిదు నిముషాల తర్వాత అతనికీ భార్య మాట నిజమే అన్పించింది లేకపోతే పంకజం లాటి భార్యని తిరిగి గుమ్మం తొక్కనీయటం ఏవిటి? కామేశ్వర్రావ్ దంపతులు ఏకాభిప్రాయానికి వచ్చేశారు

మరో అయిదు నిముషాల్లో పంకజం రాక నిర్ధారణ ఆ చుట్టు పక్కల అందరికీ అందజేయబడింది

ఔరౌరా! ఎంత విడ్డూరం! నమ్మలేక పోతున్నాం సుమా!

అందరికీ ఒకటే ఆరాటం!

యింతకీ గోపాల్రావ్ దేవుడా దెయ్యమా అని! పంకజం రానంతవరకు శ్రీరామచంద్రుడే అయ్యాడు!


ఆఖరికి చాలసేపు తర్జన భర్జనలు వాదోపవాదాలు అయ్యాక గోపాల్రావ్ కూడా ఒక తిరుగుబోతే అయ్యుండాలి అన్న నిర్ణయం జరిగింది మెజారిటీ అభిప్రాయం అలా వుంది

మైనారిటీ అభిప్రాయం సందిగ్ధంలో వుంది

మైనారిటీ గ్రూప్ వాళ్ళు మెజారిటీ గ్రూప్‌తో కొంతసేపట్లో ఎలాగూ కలవక తప్పదని వాళ్ళ నమ్మకం!

కుళ్ళిపోయిన ఈ సంఘంలో ఓ మనిషి ఈ సంఘంలో సభ్యుడు అంత మంచిగా ఔదార్యంగా క్షమాహృదయంతో విశాలమైన మనస్సుతో ప్రవర్తించటానికి ఎటువంటి పరిస్థితుల్లోనూ వీలు లేదు ఒకవేళ అలా ప్రవర్తించాడూ అంటే దాని వెనకాల ఏదో చెడువుండి తీరాలి! అంతే! అది ఈ సంఘనీతి! సిద్ధాంతం!

పంకజం రాక నిర్ధారణ కాగానే వాళ్ళ యింటికి వెళ్ళి పంకజాన్ని చూసి శల్యపరీక్ష చేసి రావాలన్న తహతహ నిల్చున్న చోట నిలవ నీయటం లేదు ఆ చుట్టుపక్కల ఆడవాళ్ళని ఎప్పుడు మొగళ్ళు ఆఫీసులోకి పోతారా పిల్లలు స్కూళ్ళకి పోతారా పంకజం మీద దండయాత్ర చెయ్యాలని వుంది



వాళ్ళకి మొగుళ్ళు ఎల్లాలు వెళ్ళకుండానే వెళ్ళొచ్చుగానీ చాల సేపు కూర్చునేందుకు వుండదు పంకజాన్ని క్రాస్ ఎగ్జామ్ చెయ్యటం హడావుడి అయిపోతుంది వచ్చింతర్వాత ఆమె వయ్యారాల్ని నంగనాచితనాన్ని మూకవుమ్మడిగా కూర్చుని తిట్టుకునేందుకు తీరిక వుండదు పంకజాన్ని చూసి వచ్చిం తర్వాత ఆ బావావేశాన్ని అణచి పెట్టాలంటే! అమ్మో! అది జరిగే పనా! అది వాళ్ళ బాద!

అందర్ని స్కూళ్ళకి ఆఫసులకి పంపి అయిదారుగురు ఆడవాళ్ళు కలసి పంకజం యింటికి బయలుదేరారు వాళ్ళకి బరించలేనంత ఎక్సైటింగ్‌గా వుంది ఏదో అద్భుత విషయం జరగబోతోందన్నట్టు వాళ్ళ గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయ్ బి ఎ వున్న వాళ్ళకి అది పెరిగిపోతోంది!

తలుపు దగ్గరకి వెళ్ళాక నువ్వంటే నువ్వనుకుని ఎలాగో ఒకరు తలుపు మీద టక టక శబ్దం చేశారు

అయిదు నిముషాలకి తలుపులు తెరుచుకున్నాయ్!

పంకజం గుమ్మంలో వున్న వాళ్ళని చూసి ఆశ్చర్యపోలేదు తను చేసిన నికృష్టపు పనికి యిటువంటి పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందని ఆమెకి ముందే తెలుసు

కానీ లోపలికి రండి అని చెప్పే శక్తి కూడా లేకపోయింది ఆమెలో వీళ్ళకి పట్టరానంత ఆశ్చర్యంగా వుంది పచ్చగా మిసమిసలాడుతూ వుండే పంకజం చిక్కి శల్యమైపోయి వుంది కళ్ళు జీవం లేనట్టుగా వున్నాయ్ వాళ్ళ చూపులు సూదుల్లా గుచ్చుకుంటున్నాయ్ ఆమెని

ఎలాగో శక్తి అంతా కూడదీసుకుని లోపలికి రండి! అంది బిలబిల మంటూ లోపలికి వెళ్ళి కూర్చున్నారు ఎవరికీ సంబాషణ ఎలా ప్రారంబించాలో అర్థం కాలేదు ఆఖరికి ఎలాగో ఒక లావుపాటావిడ అడిగింది ఎప్పుడొచ్చావ్? ఆ అడిగిన తీరులో విపరీతమైన వ్యంగ్యం అసహ్యబావం నిండి వున్నాయ్

పంకజానికి గొంతు పెగిలి మాట రావటం లేదు ఆమెకి తను ఎంత ఘోరమైన నీచాతి నీచమైన తప్పు చేసిందో యిప్పుడు తెలుస్తోంది సిగ్గుతో ఆమె మనస్సు చచ్చిపోతోంది పశ్చాత్తాపంతో ఆమె కృంగిపోతోంది అందుకు తోడు గోపాల్రావ్ మంచితనం మునుపటి లాగానే అతను చూపించే ప్రేమానురాగాలు ఆమెకి చచ్చిపోవాలనే కోరికని కలుగజేస్తున్నాయ్ అంతకన్న అతను తనని వాంచిస్తేనే బావుండుననిపిస్తోందామెకి

యిన్నాళ్ళూ ఎక్కడున్నావ్? యింకో గొంతు ప్రశ్నించింది

ఆ ఁ! ఈ ప్రశ్నతో తడబాటుగా కళ్ళెత్తి చూసింది పంకజం ఆ కళ్ళలో తప్పు చేశానన్న న్యూనతా బావం కీకారణ్యంలో చుట్టూ పులుల మధ్య చిక్కుకున్న ఆడపిల్ల కళ్ళలో కనబడే హృదయ విదారకమైన బీతి ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయ్ ఆమె జవాబు చెప్పలేకపోయింది

# తిరిగి రాలేని వసంతం

మరుక్షణంలో చేతుల్లో మొహం దాచుకుని పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోవటానికి ప్రయత్నం చేయసాగింది యిటువంటి పరిస్థితుల్లో తను ఎడ్చినా అది ఎదుటి వాళ్ళకి నంగనాచితనంగానూ వంకరగానూ అన్పిస్తుందని ఆమెకి తెలుసు

చేసిందంతా చేసి యిప్పుడేడిస్తే ప్రయోజనం ఎం వుంది? ఆడదానికి హద్దు జంకు అనేవి వుండాలి! అతని పరువు మంటగలిపావ్! యింత జరిగినా మళ్ళీ తిరిగి తెచ్చుకున్నాడూ అంటే మేం నమ్మలేక పోయాం!

నీ బర్తకి ఎం తక్కువని పరాయి మగాడితో లేచిపోయావ్?

మా అందరికీ తలవంపులు తెచ్చావ్! ఆడజాతికి ప్రాతినిద్యం వహిస్తూ అందొకావిడ

పరామర్శ అలాంటి మాటలతో సాగిపోయింది చక్రవర్తి వివరాలు అడిగారు పంకజం ఏం సమాదానం చెప్పలేదు వంచిన తల ఎత్తలేదు అదే పరిస్థితి యించుమించుగా రెండు రోజులకోసారి పంకజం ఎదుర్కోవలసి వచ్చింది ఓ నెల రోజుల పాటు పంకజం అంటే ఆ చుట్టుప్రక్కల వాళ్ళకి జూలోకి తెచ్చిన కొత్త వింత జంతువయి పోయింది నెల రోజులయ్యేసరికి కాస్త పాతబడింది పంకజం చుట్టుపక్కల జనానికి చాల లోకువయి పోయింది

గోపాల్రావ్ సాయంత్రం ఆపీస్ నుంచి రాగానే అతన్ని పట్టుకుని నన్ను ఎందుకు తీసుకొచ్చారు? మీ మంచితనాన్ని నేను బరించలేను! అంటూ ఎడ్వటం చేసేది

గోపాల్రావ్ మంచిమాటలతో ఓదార్చేవాడు

నువ్వెలాటి దానివయినా నాకు నువ్వు కావాలి నాకు తెలిసిందల్లా అదొక్కటే! అంతే! అనేవాడు

(పంకజానికి యిప్పుడు రెండు కొత్తపేర్లు వచ్చాయ్ లేచి పోయింది చెడిపోయింది )

కానీ నెలరోజుల తర్వాత పంకజం వేసిన అదే ప్రశ్నకి గోపాల్రావ్ సమాధానంలో కాస్త మార్పు వచ్చింది నేను తీసుకు రాకపోతే ఎక్కడికి వెళ్తావ్? ఆ చక్రవర్తి గాడు కొట్టి కొట్టి నీప్రాణాలు తీసుండేవాడు నీ సవతి తల్లి నిన్ను వాళ్ళ గుమ్మం తొక్కనిస్తుందా?

అతను పంకజాన్ని తీసుకు వచ్చేటప్పుడు ఆమె తనక్కావాలని తీసుకు తెచ్చుకున్నాడు ఎవరూ తీసుకు వెళ్ళటల్లేదు కనుక అనే ఆలోచనే రాలేదప్పటికి అప్పుడు ఎవరు వచ్చి మేం తీసుకు వెళ్తాం అన్నా ఒప్పుకునే వాడేకాదు యిప్పుడు ఆ ఆలోచన అప్పుడప్పుడు ఒక్క క్షణం మారుతూ వుంటుంది

అందుక్కారణం వుంది ఎవరైనా మంచిపని చేస్తే వాళ్ళ మీద వున్న గౌరవం పెరుగుతుంది అందుకు విరుద్ధంగానూ విచిత్రంగానూ యిప్పుడు గోపాల్రావ్ అంటే ఆపీస్‌లోనూ చుట్టు పక్కలా కూడా తేలిక బావం ఏర్పడిపోయింది

ఈ నెలరోజుల్లోనూ అతని హృదయాన్ని క్షోభపెట్టే సంఘటనలు చాలానే జరిగాయ్ ఒకసారి ఆఫీస్‌లో ఒకతనకి మరో చోట పెద్ద వుద్యోగం రావటంతో పెద్ద హోటల్లో పార్టీ యిచ్చాడు పార్టీలో మందు కూడా వుంది పార్టీ మంచి రసపట్టులో వుండగా ఒక పక్కగా కూల్‌డ్రింక్ సీసా ఎదురుగా పెట్టుకుని ఏదో ఆలోచిస్తున్న గోపాల్రావ్ దగ్గఱకి కామేశ్వర్రావ్ తూలుతూ వచ్చాడు ఏవిఁటోయ్ గోపాలం అంత డల్‌గా వున్నావ్? నీకు హుషారెక్కించే మంచి ఎట్మలు ఈ హోటల్లో ఎవైలబుల్! ఏర్పాటు చెయ్యమంటావేమిటి? అతని మాటలు ముద్దుగా వస్తున్నాయ్ కామేశ్వర్రావ్‌ని యిటు వంటి స్థితిలో చూడటం గోపాల్రావ్‌కేం కొత్త కాదు ఎవరు ఏ పార్టీ యిచ్చినా అందులో మందు లేకపోతే ఒప్పుకోడు వాళ్ళచేత బలవంతంగా ఏర్పాటు చేయిస్తాడు వూరికే దొరికింది కదా అని బాగా ఎక్కిస్తాడు కానీ గోపాల్రావ్‌తో యిలా మాట్లాడటం యిదే మొదటిసారి అతను విస్తుపోయి చూస్తున్నాడు కామేశ్వర్రావ్ అలా అడగ్గలిగాడూ అంటే అందుక్కారణం కూడా అతనికి అర్థం అయింది అతని మనస్సెలాగో అయిపోయింది


యింకా చాటిందుగ్గురూ! మీ పంకజ్జం లేచిపోయినా అంత లైట్‌గా తీసుకున్నావంటే నువ్వు గ్రంధసాంగుడివి రసికుడివి అయ్యుంటావులే కమాన్! జాయినజ్! విస్కీ గ్లాస్ తెచ్చి గోపాల్రావ్ నోటికందించాడు అతనికి గుండె ఆగినట్టుగా అయింది అతనికో కొత్త విషయం అర్థమవుతోంది అంటే తన చుట్టు పక్కల వాళ్ళ అబిప్రాయం యిదా! యింతలో ముకుందరావ్ వచ్చాడక్కడికి హలో గురూ! మీ పంకజం రంబలా వుంటుందిట కదా! ఒక్క నైటు నాకు ఛాన్సివ్వు గురూ! నువ్వు మా ఫ్రెండ్‌వని ఈ మద్యే తెలిసిందిలే! అయినా ఎంగిలి కూడేగా! వాడు తాగుబోతు తిరుగుబోతూను గోపాల్రావ్ ఆవేశంతో చెయ్యెత్తాడు

వాళ్ళిదివరకు గోపాల్రావ్ ఛాయల క్కూడా వచ్చేవాళ్ళు కాదు

పక్కనున్న ఎవరో ఆ చెయ్యి పట్టుకుని రబస జరుక్కుండా ఆపారు యిక ఒక్కక్షణం కూడా అక్కడ నిలవలేనట్టుగా యింటికి బయలు దేరాడు పార్టీ యిస్తున్న శంకరం గోపాల్రావ్‌ని ఆపటానికి ప్రయత్నిస్తూ అన్నాడు వాళ్ళన్నారని మనం కోపగించుకుంటే ఎలా? లోకం తీరే అంత! నీబార్యని మళ్ళ నువ్వు తీసుకు రావటం తప్పు యిది నలుగుర్నూ అనుకుంటున్న మాటే!

ఆరోజు నుంచి గోపాల్రావ్ హృదయంలో తుపాను చెలరేగింది తను చేసిన పని తనమీదనే యిలా దెబ్బ తీస్తుందని వూహించలేక పోయాడు అతనిలో రేగిన తుపాను వుదృతం రోజు రోజుకి పెరిగిందే తప్ప తగ్గలేదు పువ్వు లాంటి సుకుమారమైన మనసున్న అతను ఆ తుపాను దాటికి తట్టుకోలేక పోయాడు అతనిలోని మనస్సనే పువ్వు ఎప్పుడో రాలిపోయి మటిలో కలిసిపోతోంది

# కాలోహి దురతిక్రమః



## ధర్మపథం

ముందు జరగబోయేది ఎలాగూ జరుగుతుంది. దానిని ఆటంక పరచడం సాధ్యం కాదు. విధి నిర్ణయం ఎలాటిదో ఇది కూడా అట్టిదే అని తెలుసుకోవాలి. కాల శబ్దానికి యముడని అర్థం చెప్పుకుంటే మృత్యువును దాటడం కూడా అసాధ్యమనే విషయాన్ని గ్రహించవచ్చును. ఈ సంగతి తోచిన యెడల ధైర్యం లేని వారికి దిగులు కలగడం స్వభావం. దిగులువల్ల మనస్సు చెడిపోవడమే కాకుండా శరీరానికి అనారోగ్యం కలుగుతుంది. అది క్రమ క్రమంగా రోగానికి కారణమవుతుంది.

"జరగవలసినది ఎలాగూ జరగక తప్పదు. దానికోసం శ్రమ పడి ప్రయత్నం చెయ్యడం వ్యర్థం" అనే అభిప్రాయంతో కొందరు ఏ విషయాన్నీ పట్టించుకోకుండా ఉంటారు. వివాహాది విషయాల్లో కూడా "ఎక్కడ ఘటన ఉంటే అక్కడే జరుగుతుంది" అని ఉపేక్షాభావం కలవారూ లేకపోలేదు. అలాగని ప్రయత్నం మానుకొని గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోలేము గదా! కాలాన్ని మనం ఎదిరించలేకపోయినా ధైర్యంతో ప్రయత్నిస్తే నడమ అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా చేసుకోవచ్చు. మన ప్రయత్నంవల్ల ఒకప్పుడు వ్యతిరేకంగా ఉన్న కాలం అనుకూలంగా మారవచ్చును. ఎప్పుడు తల్లి గర్భం నుంచి నేలపై పడ్డామో, ఎప్పుడో ఒకప్పుడు నేలలో కలిసిపోక తప్పదని అప్పుడే తెలుసుకుంటాం. కాని ఆ విషయాన్ని ఎప్పుడూ అనుకుంటూ ఉండం. అల్ప కాలంలోనే మరణం సంభవిస్తుందని అనుకుంటే - ఏ కార్యకలాపాలూ జరగనే జరగవు. జీవితం శాశ్వతమనే దృష్టితోనే నిత్యకృత్యాలతో పాటు అభివృద్ధి సాధనకు అన్ని విధాలా కృషి చెయ్యవలసి ఉన్నది. ఎట్టి క్లిష్ట పరిస్థితులనైనా ధైర్యంతో ఎదుర్కొనడానికి గట్టి ప్రయత్నం చెయ్యాలి. అధైర్యపడక ధైర్యంతోనూ, పట్టుదలతోనూ ఉంటే అనుకున్న పనులు నెరవేరగలవు. "కాలం దాటరానిది" అని అను కుంటూనే ఉంటే మనిషి క్రుంగిపోవడం తప్ప మరే ప్రయోజనమూ కనబడదు.

—బులుసు వేంకట రమణయ్య

అతనికి తెలిసిందల్లా ఒక్కటే. అది అతనికి పంకజం మీద వున్న ఈ సంఘం వూహించలేని , అర్థం చేసుకోలేని పిచ్చి ప్రేమ. ఆ ప్రేమతోనే ముందు ముందు తాను ఎదుర్కోబోయే అవమానాల గురించి వూహించకుండా తీసుకొచ్చాడు తన యింటికి ఆమె చేసిన చెడు అతని మనస్సుని క్షోభపెట్టినా ఆమెమీద అసహ్యాన్ని కల్గించలేదు. చక్రవర్తి ఆమెను హింసిస్తుంటే చూడలేక పోయాడు.

అమాయకమైన నిష్కల్మషమైన అతని మనస్సుకి ప్రేమించటం ఒక్కటే తెలుసు.

కానీ సంఘం వూరుకోలేదు. గోపాల్రావ్ తమకి దూరంగా వున్నత శిఖరం మీద వుంటే దానికి కన్నెర్ర అయింది. అతన్ని నానా విధాలా అవమానించి, రెచ్చగొట్టి క్షోభపెట్టింది. క్రిందకి జారిపోయేలా చేసింది.

అప్పుడే ప్రారంభించాడు అతను మనశ్శాంతి కోసం మందుకొట్టడం.

సంఘం అతని చేత తాగించింది.

కానీ పంకజాన్ని పువ్వుల్లో పెట్టి చూసుకునేవాడు.

అందుకు సంఘం ఈర్ష్యతో భగ్గుమంది!

★ ★ ★

కాల గర్భంలో నాలుగు సంవత్సరాలు గడచిపోయాయ్. యిప్పుడు గోపాల్రావ్ యిరవై నాలుగ్గంటలూ తాగుతూనే వుంటాడు. పంకజాన్ని కొడుతూ వుంటాడు. తను పెద్ద త్యాగం చేశానని విరుచుకు పడుతూ వుంటాడు భార్యమీద. మత్తు దిగిపోయాక అప్పుడు పశ్చాత్తాపపడినా అది మళ్ళీ మత్తులోకి వెళ్ళే వరకే.

పంకజం ఆ యింట్లోంచి ఏదో ఒకరోజు నెట్టివేయబడు తుందేమోనన్న అనుమానం సంఘానికి వచ్చింది.

చివరిగా ఒక్కమాట! యిదికేవలం కల్పిత కథకాదు. ఈ సంఘంలో గోపాల్రావ్‌లాంటి మంచివాళ్ళు వున్నారు. కానీ వాళ్ళకి మనోధైర్యం, ఆత్మబలం తక్కువై చివరికి చేసిన మంచికి ఫలితం లేకుండా చేస్తున్నారు. గోపాల్రావ్ మంచితనానికి తోడు సంఘాన్ని పూచిక పుల్లలా తీసి పారేయగల మనస్థయిర్యం వుండి వుంటే బంగారంలాంటి అతని మంచితనానికి పరిమళం కూడా వచ్చి అతని జీవితం నందనవనం అయ్యేది. అతను తన జీవితంలోకి మళ్ళీ వసంతం తెచ్చుకోవాలనుకున్నా సంఘం దాన్ని రానివ్వలేదు. □